నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

గురువారం 30 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 30, 2023
SURYAPET
పేజీలు : 12
PAGES

# నేడే పోలింగ్

## అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం

- ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్
- ఉదయం 5.30 గంటల నుంచే మాక్ పోలింగ్
- జిల్లాలో 1,201 పోలింగ్ కేంద్రాలు.. 9,85,962 మంది ఓటర్లు
- 4 నియోజకవర్గాల బరిలో 92 మంది అభ్యర్థులు
- పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సామగ్రి, సిబ్బంది
- సమస్యాత్మక కేంద్రాల వద్ద అదనపు బలగాలు
- ఓటు వేసేందుకు గుర్తింపు కార్డు తప్పనిసరి
- పకడ్బందీగా నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్ వెంకట్రావ్
- ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత పోలింగ్‌కు అన్ని చర్యలు : ఎస్పీ రాహుల్ హెగ్డే

3లో..

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. గురువారం ఉదయం 7గంటల నుంచి మొదలయ్యే పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. పోలింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బంది సామగ్రితో బుధవారం సాయంత్రానికి తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ఆయా నియోజకవర్గాల డిస్ట్రిబ్యూటర్ కేంద్రాల్లో వారికి ర్యాండమైజ్ పద్ధతితో విధులు కేటాయించారు. వారంతా ఉదయం 5.30గంటల వరకు ఆయా ఆభ్యర్థుల పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ షురూ చేసి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుపనున్నారు. ఇప్పటికే ఓటర్లందరికీ క్షేత్రస్థాయిలో బీఎల్ఓల ద్వారా పోల్ చిట్టీల పంపిణీ కూడా పూర్తయ్యింది. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణ కోసం భారీగా పోలీసు బందోబస్తును కూడా వినియోగిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో మొత్తం 92 మంది అభ్యర్థులు బరిలో ఉండగా 1,201 పోలింగ్ కేంద్రాల్లో 9,85,962 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇన్నాళ్లు విస్తృత ప్రచారం నిర్వహించిన ప్రధాన పార్టీల అభ్యర్థులంతా పోల్ మేనేజ్‌మెంట్‌పైనే దృష్టి సారించారు.

– సూర్యాపేట, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ)



సూర్యాపేటలోని పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూటింగ్ సెంటర్‌లో ఎన్నికల సిబ్బంది



